**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.22.10.2018.**

# <u>దాడి చేసిన కేసులో ముగ్గురు నిందితులకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.545/2012 సెక్షన్ 326, 324 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితులైన విజయవాడ, పెనమలూరు మండలం, వణుకూరు గ్రామానికి చెందిన 1) బడుగు వెంకట కృష్ణారావు(50), 2) బడుగు నాగేశ్వర రావు(52), 3) మాదు సుబ్బారావు(31)లపై నేరం రుజువైనందున ది.22.10.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు నిందితులకు ఒక్కొక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాది దాదుడైన కంకిపాడు మండలం, ఈడ్పుగల్లుకు చెందిన బోల్లా అంకారావు(38) ఇంటి వెనుక ఉన్న మాదు అన్నపూర్ణకు మధ్య పాత గొడవల నేపద్యంలో ఆ గొడవలను రాజీ చేయు నిమిత్తం అంకారావు మేనమామ అయిన బడుగు శివనాగేశ్వర రావు పిలవగా ది.10.09.2012న వణుకురు గ్రామం వెళ్ళి సాయంత్రం 5 గంటల సమయంలో ఇరువర్గాల వారు రాజీ ప్రయత్యం చేయు చున్న సందర్భంలో సంబంద లేని ఫిర్యాది దారుని మామ, చిన్న మామ మరియు మరో వ్యక్తి అయిన పై ముగ్గురు నిందితులు అంకారావుతో గొడవ పెట్టుకుని ప్రక్కనే ఉన్న రాయితో దాడిచేయడం జరిగింది.

ఈ క్రమంలో ఫిర్యాది దాదుడైన బోల్లా అంకారావు(38) ఇచ్చిన ఫిర్యారు మేరకు పెనమలూరు పోలీస్‌స్టేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ శ్రీ దర్మేంద్ర గారు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా దాడిచేసిన పెనమలూరు మండలం, వణుకూరు గ్రామానికి చెందిన 1) బడుగు వెంకట కృష్ణారావు(50), 2) బడుగు నాగేశ్వర రావు(52), 3) మాదు సుబ్బారావు(31)లపై ది.12.09.2012న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి శ్రీ శ్రీకృష్ణ గారు వాదనలు వినిపించగా పెనమలూరు మండలం, వణుకూరు గ్రామానికి చెందిన 1) బడుగు వెంకట కృష్ణారావు(50), 2) బడుగు నాగేశ్వర రావు(52), 3) మాదు సుబ్బారావు(31)లపై నేరం రుజువు కావడంతో 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి బి.పద్మ గారు, ది.22.10.18న నిందితులకు ఒక్కొక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---